నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
11 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# మద్యం వ్యవహారంలో చేతులు కలుపుతున్న

# సిండికేట్లు..!

- రెండు రోజుల్లోనే 37 వేలు.. మొత్తంగా 57,709
- దరఖాస్తు రుసుముతో 1,154 కోట్లు ఆదాయం
- 2017తో పోలిస్తే ఆదాయం మూడు రెట్లు
- నేడు, రేపు గడువు.. ఇంకా పెరిగే చాన్స్
- అడ్డుతగులుతున్న ఎమ్మెల్యేలకు క్లాస్
- మద్యం షాపుల్లో తల దూర్చవద్దని సీఎం హెచ్చరిక
- దరఖాస్తులను నియంత్రించవద్దంటూ వార్నింగ్



## మద్యం షాపులకు దరఖాస్తుల వెల్లువ

మద్యం షాపుల వ్యవహారంలో రాజకీయ నేతల సిండికేట్ల జోరు కొనసాగుతోంది. పార్టీలకు అతీతంగా పలువురు నేతలు మద్యం షాపులను దక్కించుకునేందుకు భాయి భాయి అంటూ చేతులు కలుపుతున్నట్లు వినికిడి. మద్యం షాపుల వ్యవహారంలో తలదూరిస్తే చర్యలు తప్ప వంతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు గట్టిగా క్లాస్ పీకాడు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు రహస్యంగా తమ బినామీలకు మద్యం షాపులు దక్కేలా వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. మద్యం షాపులకు రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు భారీగా రావడంతో ఆదాయం కూడా పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

...3లో..

## జిహెచ్‌ఎంసిలో జిఎంసి కమిషనర్



**గుంటూరు (కార్పొరేషన్):** గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వివిధ కేటగిరులుగా ఆస్తిపన్ను విధింపు, వసూళ్లు, సమగ్ర రహదారి నిర్వహణ విధానం, ఆర్థిక వనరులు, ముఖ్యమైన ప్రాజెక్ట్ లను గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బృందం గురువారం పరిశీలించింది. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో అమలు చేస్తున్న కార్యక్రమాల స్టడీ టూర్ లో భాగంగా గురువారం జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రాజెక్ట్ లను నగర కమిషనర్ బృందం పరిశీలించింది. కమిషనర్ బృందానికి తొలుత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో నగర జనాభా, నివాస, కమర్షియల్ భవనాలు, ఆస్తి పన్ను విధింపు, వసూళ్ళు వివరాలను నోడల్ అధికారులు వివరించారు. హైదరాబాదులో అమలు చేస్తున్న సమగ్ర రహదారి నిర్వహణ విధానాన్ని కమిషనర్ బృందం పరిశీలించి, విధి విధానాలను తెలుసుకున్నారు. ఆస్తి పన్ను పరిధిలోకి వచ్చే భవనాలను భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) ద్వారా పర్యవేక్షణ తీరును పరిశీలించారు. ప్రాజెక్ట్ ల పరిశీలనలో భాగంగా హైదరాబాదు ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పాయింట్, ఆర్.డి.ఎఫ్, వింగ్రో కంపోస్ట్ యూనిట్ లను సమగ్రంగా పరిశీలించి, నిర్వహణ, పనితీరు, ఖర్చులను అధికారులు వివరించారు.

# కరుణించు కనకదుర్గమ్మ..

**గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 8 వ రోజు గురు వారం నగరంలోని పలు ఆలయాలలో అమ్మవారిని దుర్గా దేవిగా అలంకరణ నిర్వహించారు విద్యుత్ దీప కాంతుల నడుమ అమ్మవారి అలంకరణ దేదీప్యంగా భక్తులకు దర్శనమిచ్చింది . స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ%శీ%లో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు, శ్రీ శాకంబరీ దేవిగా అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, శుభ గాత్ర ఆర్ట్స్ అకాడమీ నాట్యాచార్య బి సురేష్ బాబు శిష్య బృందం చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగాయి.కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు అమ్మవారికి శ్రీ దుర్గాదేవిగా అలంకరణ చేశారు. కొల్లం చిట్టెమ్మ, రమాదేవి బృందం చే భక్తి రంజని తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుహాసినిలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరణ చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ



అధ్యక్షుడు యడ్లపాటి అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,

మిగతా 3లో..

## స్టాంప్ వెండర్ల సమస్య పరిష్కరిస్తా: శాసనసభ్యురాలు గల్లా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్:** స్టాంప్ వెండర్ల సమస్యను సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరిస్తానని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. స్థానిక 29 వ వార్డులో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా స్టాంప్ వెండర్ల జేఏసీ చైర్మన్ షేక్ రషీద్ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను వివరించారు. గత ప్రభుత్వం నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల స్థానంలో ఈ – స్టాంప్ లను తీసుకు వచ్చిందని వివరించారు. దానితో తమ ఆదాయానికి అడ్డుకట్ట పడిందని, తిరిగి పూర్వం లాగే సాధారణ నాన్ – జుడిషియల్ స్టాంప్ పేపర్లు విడుదల చేయించాలని ఆమెను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. సిఎం దృష్టి కి సమస్యను తీసుకు వెళ్ళి పరిష్కరిస్తానని చెప్పినట్లు వెల్లడించారు. స్టాంప్ పేపర్లు కూడా కొరత లేకుండా విడుల చేయిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో 29 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ సుభాని, డాక్యుమెంట్ రైటర్ షేక్ నసీమ పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి కుళాయి ఇవ్వాలి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మోహన్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పంచాయతీ రాజ్ చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని నిధులు, విధులు పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించ వచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కింది స్థాయి పరిపాలన లో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది అని దీని పనితీరు జిల్లా, రాష్ట్ర స్థాయి లో ప్రతిభింబిస్తుందని అని చట్టాల పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా పాలనలో నాణ్యత పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవిగా దర్శనమైన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలం కంఠం రాజు కొండూరు గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారు గురువారం శ్రీ దుర్గాదేవి గాభక్తులకు దర్శన మిచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజా రులు శ్రీ దుర్గాదేవిగా అలంకరణ చేయడం తో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు మహిళలు, ప్రజలు దుర్గాదేవిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు..

## శ్రీ సాయి మహాద్వారం కలిశ ప్రతిష్ఠ మహోత్సవం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానం లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి మహాద్వారం కలిశ ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. మహాద్వారాన్ని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రారంభించారు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాధవి దంపతులు, పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేషు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎడ్లపాడు అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య పంచ కళాశాలను ప్రతిష్ట చేశారు. బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణదాతలనుఘనంగా సత్కరించారు. అన్న సమారాధన జరిగింది.

## విజ్ఞాన్ నిరులలో దసరా శరన్నవరాత్రులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** అభీష్టదాయిని, శక్తి స్వరూపిణి దుర్గాదేవి అని విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్య క్షులు లావు రత్తయ్య అన్నారు. దేవీ నవరాత్రులలో ఏడవ రోజున అమ్మవారిని విజ్ఞాన్ పలకలూరులో అమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తి కి, ధైర్యానికి, సిరి సంపదలకు ప్రతీక అయిన దుర్గాదేవిని ఆరాధిస్తే శుభాలు కలుగుతాయని సూచించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు బతుకమ్మ, దసరా వేష ధారణ, దాండియా, సాంప్రదాయ వస్త్ర ధారణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక తెలిపారు.

# మానసిక ఒత్తిడిని దూరం చేస్తే ఆరోగ్యం: డాక్టర్. సుబ్బారావు



**తెనాలి మేజర్ న్యూస్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అక్టోబర్ 10 – 2024 సంవత్సరం అవగాహన సదస్సు, "పనిలో మానసిక ఆరోగ్యం పై దృష్టి పెట్టండి" ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డాక్టర్ సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని మానసిక ఆరోగ్యం లేనిదే అసలు ఆరోగ్యమే లేదని తెలియజేశారు మానసిక ఒత్తిడి ఆందోళన వంటి సమస్యల వలన చిన్న వయసులోనే రక్తపోటు మధుమేహం గుండెపోటు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు మన దేశ జనాభాలో 15% మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని , కావున ఈ వ్యాధులపై అవగాహన పెంచుకొని వైద్యం పొందాలన్నారు మానసిక రుగ్మతలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ప్రతి సంవత్సరం ఒక నేపథ్యం థీమ్ నిర్ణయిస్తారు ఈ సంవత్సరం థీమ్" పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రధానంగా చేశారన్నారు" ప్రపంచ జనాభాలో 60 శాతం ఉద్యోగులు ఉన్నారు వారిలో ప్రతి ఏటా 300 మిలియన్ల మంది ఆందోళన ,280 మిలియన్ల మంది కుంగుబాటులో బాధపడుతున్నారు. ఏడు లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు ,తద్వార ఉద్యోగుల సామర్థ్యం తగ్గిపోతుందన్నారు దీని వలన మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావం చూపుతుందన్నారు ఉద్యోగులతో పాటు ప్రజల కూడా మానసిక వ్యాధులు నిర్మూలన పట్ల అవగాహన పెరగాలన్నారు నిరాశ ఆందోళన వంటి సమస్యలను మొగ్గ దశలోనే గుర్తించగలిగితే వాటిని సులభంగా నివారించవచ్చు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి క్రమం తప్పకుండా యోగా మెడిటేషన్ చేయాలన్నారు మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో తెనాలి జిల్లా మానసిక ఆరోగ్య కార్యకర్త శ్రావణి ,మానసిక సామాజిక కార్యకర్త బాలయ్య మరియు కొలకలూరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్స్, సిహెచ్ఓస్, ఏఎన్ మ్స్,ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



పెదకాకాని మేజర్ న్యూస్ : శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల 8రోజు శ్రీ దుర్గాదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. ఉభయదాతలు శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవములలో భాగముగా సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు తదితర పూజలు అర్చకస్వాములు నిర్వహించినారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా శ్రీ కశీవిశ్వేశ్వర భక్తసమాజం, కొండేపాడు వారిచే భజన, వేదాంతం కూచిపూడి ఆర్ట్ ఆకాడమీ, విజయవాడ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, ఉషోదయ నాట్యమండలి, చెరుకుపల్లి వారిచే మోహిని భస్మాసుర పూర్తి నాటకం జరిగినవి. నవరాత్రులు చివరి రోజు శనివారము ఉదయం గం. 10.30 ని౹౹ఎలకు పూర్ణాహుతి, సాయంత్రం గం.4.30 నుండి శమీవృషపూజ నిర్వహించబడునని, సాయంత్రం గం.6.00లకు పంచ హారతులు తదుపరి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము అత్యంత వైభవోపేతముగా ప్రత్యేక అలంకరించిన పూల వాహనముపై మేళతాళముల నడుమ జరుగునని ఆలయ ఉపకమీషనరు తెలిపారు. దసరా నవరాత్రులలో శుక్రవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధనిదేవి రూపములో భక్తులను అనుగ్రహిస్తారని ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ విజ్ఞప్తి చేసినారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**తాడికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో బండ్ల కోటేశ్వరరావు మిత్రమండలి సారధ్యంలో మెరకల మీద రామాలయం వద్ద గల లింగయ్య బడి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులైన వాసిరెడ్డి జయరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్య శిబిరంలో 72 మందికి పరీక్షలు చేయగా 31 మందికి కంటి శుక్లములు గుర్తించి వారిని ఉచిత బస్సు సౌకర్యంతో శంకర కంటి ఆసుపత్రికి తీసుకుని వెళ్లి ఆపరేషన్ కూడా ఉచితంగా చేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, దనేకుల హరిబాబు, జనసేన నాయకులు నీలాద్రి వెంకటేశ్వరరావు, బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ బిలాల్, చింతల భాస్కరరావు, కాసింశెట్టి పున్నారావు, షేక్ రఫీ,అనిషా, చింతల లంక నాంచారయ్య, కొణతాల ఏసుబాబు, పరిసపోగు లాజరు, శ్యామ్, బొబ్బిలి రమేష్, పసుపులేటి మాణిక్యరావు, పెండ్యాల లాజరు, నీరుకొండ పెద్దబ్బాయి, దనేకుల నాగేశ్వరరావు, పెద్ది తిరుపతిరావు, త్రిపురనేని అప్పారావు, జొన్నలగడ్డ సదా, కంతేటి అంజయ్య, ముత్యాలు, మొవ్వ రవి, శంకరా కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా మృతి భారతదేశానికి తీరని లోటు:- కందుల వేణు వర్ధన్



**తెనాలి మేజర్ న్యూస్:** రతన్ టాటా మృతి భారతదేశానికి తీరని లోటు అనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. దేశం గర్వించే వ్యాపార శిఖరం,గొప్ప మేధావిగా ఎన్నో కొత్తఆవిష్కరణలకు సృష్టికర్తగా, కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికి తీసిన గొప్ప పారిశ్రామిక వేత్త అని పేర్కొన్నారు.వారు సంపాదించిన డబ్బులో సమాజ సేవకు అధికంగా వినియోగిస్తూ, దాన ధర్మాలు చేయడంలో అపరదానకర్ణుడిగా పేరొందారన్నారు.ఎంత ఎదిగినా నిరాడంబరంగా సాగిన వారి జీవనం ఎందరికో ఆదర్శనీయ మన్నారు.ఉన్నత భావాలు గల మానవతావాదిని కోల్పోవడం తీవ్ర విచారకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు కందుల వేణు వర్ధన్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మానవత్వానికి మనిషి రూపం రతన్ టాటా

**రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జనసేన నేతలు**



**గుంటూరు (మేజర్ న్యూస్) :** పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్, తన మేధో శక్తితో భారతదేశ రూపురేఖలు మార్చిన టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశం ముందు ఆ తరువాతే ఏదైనా అంటూ నిస్వార్ధ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా టాటా నిలిచారంటూ కొనియాడారు. గురువారం రతన్ టాటా చిత్రపటానికి శ్రీనివాసరావుతోటలో పూలమా లలు వేసి ఘననివాళులర్పించ్చారు. తన సంపాదనలో అధిక భాగం దేశానికి, పేదలకు ఖర్చు చేసిన మానవతామూర్తి రతన్ టాటా అన్నారు. గుండుసూది నుంచి విమానం వరకు ఉప్పు నుంచి ఉక్కు వరకు తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక యవనికపై తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. నివాళులర్పించిన వారిలో రెల్లి సంఘం నేత సోమి ఉదయ్ కుమార్, కోలా అంజి , ఫణి , నందూరి స్వామి,చింతకాయల సాయి, అలా కాసులు తదితరులున్నారు.

## రేవేంద్రపాడు గ్రామంలో పర్యటించనున్న నీతి అయోగ్ బృందం

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో నీతి అయోగ్ బృందం శుక్రవారం పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు . రేవేంద్రపాడు క్లస్టర్ పరిధిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పర్యటనకు ప్రొఫెసర్ రమేష్ చంద్ తోపాటు ఆరుగురు సభ్యుల బృందం పర్యటించనున్నట్లు తెలిపారు .ప్రకృతి సాగు చేస్తున్న రైతులతో నీతి అయోగ్ బృందం ముఖాముఖిగా కలసి వివరాలను. అడిగి తెలుసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆక్రమణలో చెరువు పోరంబోకు - చోద్యం చూస్తున్న అధికారులు



**పెదకాకాని మేజర్ న్యూస్:** గుంటూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న పెదకాకాని మండలంలో ప్రభుత్వ స్థలాలు, చెరువు పోరంబోకులు అడ్డంగా ఆక్రమణలకు గురవుతున్న పెదకాకాని రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ చోద్యం చూస్తున్నారు గ్రామస్థాయిలో ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన వీఆర్వోలు ముడుపులు తీసుకుని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆక్రమణదారులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి పెదకాకాని మండలంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న అధికారులు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు బినామీలను ఏర్పాటు చేసుకొని ఆక్రమణదారుల దగ్గర ముడుపులు తీసుకొని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు పెదకాకాని మండలం సిఆర్డిఏ పరిధిలో రావడంతో మండలంలోని భూములకు విపరీతమైన రేట్లు వచ్చాయి దీంతో ఆక్రమణదారులు ఎక్కడ ప్రభుత్వ స్థలం కనబడితే అక్కడ ఆక్రమించడానికి సిద్ధపడుతున్నారు మండల కేంద్రమైన పెదకాకాని సర్వే నంబర్ 905, 1%2%3 లో చెరువు పోరంబోకు స్థలము ఉంది ఈ స్థలం మీద ఎంతో మంది ఆక్రమణదారులు కన్నేశారు స్థలాన్ని కాజేయడానికి చేయని ప్రయత్నం లేదు ఈ స్థలానికి పక్కనే ఉన్న పట్టా స్థలాలకు రేట్లు కోట్లలో ఉండటంతో ఈ స్థలాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని ఆక్రమణదారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు ప్రస్తుతం ఆ స్థలాన్ని ఒక ప్రముఖ పార్టీకి చెందిన నాయకుడు ఆక్రమించుకొని స్థలాన్ని చదును చేసి దర్జాగా షెడ్డు ఏర్పాటు చేసుకున్నాడు ఈ ఆక్రమణదారుడు స్థలాన్ని ఆక్రమించుకునే సమయంలో స్థానిక అధికారులకు ముడుపులు అందజేసినట్లు సమాచారం దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు గానీ పంచాయతీ అధికారులు కానీ అటు ఆక్రమణ వైపు కన్నెత్తి చూడలేదు గతంలో ఇదే స్థలాన్ని ఆక్రమించుకొని గుడిసెలు వేయడానికి ప్రయత్నం చేసిన ఓ దళితుడిపై పోలీస్ కేసులు నమోదు చేయించిన స్థానిక అధికారులు ప్రస్తుత ఆక్రమణదారుడికి వెన్నుదన్నుగా ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఏది ఏమైనా ప్రభుత్వ స్థలాలని కాపాడవలసిన సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఎమ్మార్వో వివరణ:-** చెరువు పోరంబోకు పంచాయతీ వారికి సంబంధించింది కాబట్టి వారికి తెలియజేసి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తానని స్థానిక తహసిల్దార్ కృష్ణ కాంత్ తెలిపారు.

# ప్రత్యేక దీపావళి ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ డైమండ్స్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అతి పెద్ద, అత్యంత విశ్వసనీయమైన బంగారు,వజ్రాభరణాల రిటైల్ చైన్లలో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఈ పండుగ వేడుకల తరుణాన్ని మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో, ప్రత్యేక దీపావళి ఆఫర్లను ప్రకటించింది. బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా, అసాధారణమైన విలువను,వినియోగదారుల సంతృప్తిని అందించడంలో మలబార్ సగర్వంగా భావిస్తుంది. ఇప్పటి నుండి 2024 నవంబర్ 3వ తేదీ వరకు కస్టమర్లు చేసే ప్రతి రూ.50,000 విలువైన కొనుగోళ్లతో పాటు, ఉచిత బంగారు నాణేలను పొందే అవకాశం ఈ ఆఫర్లు అందిస్తున్నాయి. ప్రతి రూ.50,000 విలువైన బంగారు ఆభరణాల కొనుగోలుపై 200 మి.గ్రా, బంగారు నాణెం ప్రీషియస్, అన్కట్ & పోల్కీ జ్యువెలరీ కొనుగోలుపై 300 మి.గ్రా, బంగారు నాణెం, వజ్రాభరణాల కొనుగోలుపై 400 మి.గ్రా, బంగారు నాణెం ఉచితంగా పొందవచ్చు. ఈ ఆఫర్లతో పాటు, కనీసం 10శాతాన్ని ముందస్తుగా చెల్లించడం ద్వారా, కస్టమర్లు తమకు నచ్చిన ధనత్రయోదశి ఆభరణాలను ముందుగానే బుక్ చేసుకోవలసిందిగా ఆహ్వానిస్తున్నారు. దీనిద్వారా, ఆభరణాలను బుక్ చేసిన రోజు ధర లేదా ఆభరణాలు కొనుగోలు చేసే రోజు ధర, ఈ రెండింటిలో ఏది తక్కువైతే అదే ధరను చెల్లించడం ద్వారా సాధ్యమైనంత ఉత్తమ విలువను పొందడానికి వీలు కల్పిస్తుంది. ఈ అద్భుతమైన ఆఫర్లను సుసంపన్నం చేయడానికి, మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రత్యేకమైన దీపావళి ఆభరణాల సేకరణలను అందించడం గర్వంగా భావిస్తోంది. ఈ ఆభరణాలు పండుగ వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించబడినవి, ఇప్పుడు అన్ని మలబార్ షోరూముల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ మా వినియోగదారులు చేసే కొనుగోళ్లకు అదనపు విలువను అందించడం ద్వారా ఈ పండుగ సీజన్ యొక్క స్ఫూర్తిని వేడుకలుగా జరుపుకోవడానికి మా దీపావళి ఆఫర్ రూపొందించబడింది' అన్నారు. "మా కస్టమర్లు సున్నితమైన మా ఆభరణాలతో మేము అందించే సువర్ణావకాశాలతో, ఈ ఏడాది పండుగ వేడుకలను మరింత ప్రకాశవంతంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఆభరణం ఒక కథను చెబుతుందని మేము నమ్ముతున్నాము.దీపావళి సందర్భంగా, తమకు ప్రియమైన వారితో శాశ్వతమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి ఇది ఒక అద్భుత అవకాశం" అన్నారు.

# హోరాహోరీగా కొనసాగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు



**మంగళగిరి మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా సహకారంతో జరుగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు హోరాహోరీగా కొనసాతున్నాయి. రెండవ రోజు క్రీడాభిమానుల కేరింతలతో క్రీడా ప్రాంగణం కోలహలంగా మారింది. 13 జిల్లాల నుంచి 14 పురుషుల జట్లు, 14 మహిళల జట్లు పాల్గొంటుండగా పురుషుల టీములను 4 గ్రూపులుగా, మహిళల టీములను 4 గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నారు. మంగళగిరి బీఎండబ్ల్యూ షోరూమ్ పక్కన గల మైదానంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. ఏర్పాట్ల పట్ల క్రీడాకారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రికి లీగ్ పూర్తి అవ్వగా శుక్రవారం నుంచి నాకౌట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. రెండవ రోజు పురుషుల విభాగంలో పశ్చిమగోదావరి జిల్లాపై కృష్ణా జిల్లా 11 పాయింట్ల తేడాతో గెలుపొందింది. కర్నూలు జిల్లాపై విజయనగరం 10 పాయింట్లు, చిత్తూరుపై గుంటూరు జిల్లా 35 పాయింట్లు, శ్రీకాకుళంపై కడప జిల్లా 11 పాయింట్లు, కర్నూలు జిల్లాపై ప్రకాశం జిల్లా 18 పాయింట్లు, మంగళగిరిపై గుంటూరు జిల్లా 20 పాయింట్ల తేడాతో విజయం సాధించాయి. మహిళ విభాగంలో కర్నూలు జిల్లాపై ప్రకాశం జిల్లా 4 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్‌గా మురళీకృష్ణ యార్లగడ్డ (మార్క్రోస్) వ్యవహరిస్తున్నారు. పోటీలలో గెలుపొందిన పురుషుల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను జవ్వాది కిరణ్ చంద్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను నందం అబద్దయ్య, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గద్దె శ్రీనివాస్, జంపాల సుబ్బారావు నగదు బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను ఆవల రవికిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను మంగళగిరి రోటరి క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గుదూరు వెంకట్రావు అందజేస్తున్నట్లు చెప్పారు.

## గంజాయి కలిగివున్న వ్యక్తి అరెస్ట్

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** అధిక మొత్తంలో గంజాయి కలిగి ఉన్న తుపాకుల వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని 9వ తేదీన పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతానికి చెందిన వెంకటేశ్వరరావు దుర్వ్యసనాలకు బానిసైనాడు. ఈ నేపథ్యంలో 15 ఏళ్ల క్రితం భార్య ఇతన్ని విడిచి వెళ్లిపోయింది. అప్పటినుంచి చోరీలు అలవాటు పడ్డాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైనాడు. నల్లపాడు రైల్వేస్టేషన్ లో గుర్తుతెలియని సాధువు దగ్గర గంజాయిని కొనుగోలు చేశాడు. ఎక్కువ ధరకు విక్రయించాలని శ్యామల నగర్ రైల్వే గేటు వద్ద వేచి ఉండగా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి 3780 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వీరేంద్రబాబు తెలిపారు. గుంటూరు, మార్కాపురంలోని పలు పోలీస్ స్టేషన్లలో 30కి పైగా కేసులు ఉన్నట్లు సూచించారు. ఇతను గుంటూరు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిద్రపోతూ.. పట్టర్లను పగలకొడుతూ దొంగతనాలు చేస్తూ ఉంటాడని సిఐ వివరించారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై డి. ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుళ్ళు వాకా రామారావు, పి ప్రసాదరావు, కానిస్టేబుల్ శివ నాగరాజు లను ఈ సందర్భంగా సిఐ అభినందించారు.



## కరుణించు కనకదుర్గమ్మ..

(మొదటిపేజీ తరువాయి)

అభిషేకాలు, గోపూజ,సువాసిని పూజ,నవదుర్గ పూజ, మహా విద్య హోమం, సామూహిక తులసీదళార్చన జరిగాయి.అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించారు.పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక అరండల్ పేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మద్యం వ్యవహారంలో చేతులు కలుపుతున్న సిండికేట్లు



10th October 8 PM Report....

| S.No | District | Total No Of Shops Notified | No Of Applications Received Upto The Day |
|---|---|---|---|
| 1 | Tirupathi | 227 | 2589 |
| 2 | Sri Satya Sai | 87 | 1041 |
| 3 | Bapatla | 117 | 1471 |
| 4 | Kakinada | 155 | 2111 |
| 5 | Annamayya | 111 | 1544 |
| 7 | Palnadu District | 129 | 1828 |
| 6 | Ananthapur | 136 | 1930 |
| 8 | Prakasam | 171 | 2478 |
| 9 | SPS Nellore | 182 | 2828 |
| 10 | NANDYAL | 105 | 1652 |
| 11 | Krishna | 123 | 1988 |
| 12 | Chittoor | 104 | 1770 |
| 14 | YSR Kadapa | 139 | 2419 |
| 15 | Anakapalli | 136 | 2455 |
| 13 | Visakhapatnam | 155 | 2841 |
| 16 | PVP Manyam | 52 | 1093 |
| 17 | Srikakulam | 158 | 3427 |
| 19 | ASR District | 40 | 869 |
| 18 | West Godavari | 175 | 3889 |
| 20 | Dr BR Ambedkar Konaseema | 133 | 3083 |
| 21 | Kurnool | 99 | 2405 |
| 22 | Guntur | 127 | 3237 |
| 23 | East Godavari | 125 | 3267 |
| 24 | Vizianagaram | 153 | 4110 |
| 25 | Eluru | 144 | 4260 |
| 26 | NTR Vijayawada | 113 | 4839 |
| | Total | 3396 | 65424 |

**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో కొన్నిచోట్ల ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టేలా వ్యవహరించిన ఎమ్మెల్యేలకు చెక్ పడింది. మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ మొదలైంది. సోమవారం సాయంత్రం వరకు 20 వేల దరఖాస్తులు మాత్రమే రాగా... గురువారం సాయంత్రానికి ఆ సంఖ్య దాదాపు 60,709కు చేరింది. అంటే.. రెండు రోజుల్లో ఏకంగా 40 వేల దరఖాస్తులు దాఖలయ్యాయి. దరఖాస్తు ఫీజుల రూపంలోనే ఇప్పటికి రూ.1,154 కోట్ల ఆదాయం సమకూరింది. ఇది మరింత పెరగనుంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో మంగళవారం నుంచి దరఖాస్తుల వెల్లువ మొదలైంది. దరఖాస్తుల గడువు మరో రెండు రోజులు పొడిగించ దంతో గురు, శుక్రవారాల్లో ఇంకా దరఖాస్తులు పెరిగే అవకాశముందని... 70వేల దరఖాస్తులు అందే అవకాశముందని భావిస్తున్నారు.

**గతం కంటే మూడురెట్లు..** రాష్ట్రంలో ప్రైవేటు మద్యం పాలసీ నోటిఫికేషన్ చివరిసారిగా 2017లో జారీ అయింది. 2017-19 కాలానికి అప్పటి టీడీపీ ప్రభుత్వం 4,380 షాపులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అప్పట్లో దరఖాస్తు రుసుము రూ.25 వేలు, రూ.50 వేలు రెండు రకాలుగా ఉండేది. మొత్తం దరఖాస్తులు 76,329 వచ్చాయి. రూ.473.81 కోట్ల ఆదాయం దరఖాస్తు రుసుముల ద్వారా సమకూరింది. ఇప్పుడు దానికి దాదాపు మూడు రెట్లు ఆదాయం వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ మద్యం షాపుల పాలసీని అమల్లోకి తెచ్చింది. దాంతో లైసెన్స్ ఫీజులు, దరఖాస్తు రుసుముల ఆదాయం లేకుండా పోయింది. బదులుగా లైసెన్సీలకు ఇచ్చే మార్జిన్ ప్రభుత్వానికి మిగిలినా ఆదాయం భారీగా తగ్గింది.

**ఆ జిల్లాల్లో ఇంకా సిండికేట్..** ప్రభుత్వ స్థాయిలో ఎంత గట్టిగా చెప్పినా కొన్ని జిల్లాల్లో పరిస్థితి మారడం లేదు. బుధవారం సాయంత్రం నాటికి ఒక్కో షాపునకు సగటున 17 దరఖాస్తులు రాగా, తిరుపతి జిల్లాలో సగటున 9.8, కాకినాడలో 11, పల్నాడులో 12.5, ప్రకాశంలో 12.5, నెల్లూరులో 13.7 చొప్పున మాత్రమే దాఖలయ్యాయి. ముఖ్యంగా తిరుపతి, కాకినాడ జిల్లాల్లో మద్యం విక్రయాలకు ఎక్కువ అవకాశం ఉన్నప్పటికీ దరఖాస్తులు చాలా తక్కువగా వచ్చాయి. ఈ జిల్లాల్లో నేతల ప్రమేయం ఎలా ఉన్నా సిండికేట్ల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఎక్సైజ్ అధికారుల ప్రమేయంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మిగిలిన జిల్లాల్లో అధికారులు దరఖాస్తులపై అవగాహన కల్పిస్తుంటే ఈ జిల్లాల అధికారులు పెద్దగా పట్టించుకోవట్లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి.

**ఎవరూ అడ్డుకోవద్దు: చంద్రబాబు..** కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు హెచ్చరించారు. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు పిచ్చాపాటిగా మాట్లాడారు. 'ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకోనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దు' అని ఎమ్మెల్యేలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. షాపులకు దరఖాస్తు చేసే గడువును ఇంకా పెంచుతామని తెలిపారు. ఆదాయం కోసం ప్రభుత్వం ఈ షాపులకు పోటీపెంచుతోందని కొందరు విమర్శిస్తున్నారని, పారదర్శకంగా అందరికీ అవకాశాలు కల్పించడం ఒక్కటే తాము చేస్తున్న పని అని అన్నారు.

## దుర్గ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ జ్ఞానసరస్వతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావు పేట పట్టణంలోని వినుకొండ వైపు వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రక్కన వెంచే సియున్నా శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో ఆరవ వార్షిక దేవి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ఎనిమీదవ రోజైనా గురువారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చివుకుల అన్నపూర్ణయ్య సిద్ధాంతి శ్రీ జ్ఞాన సరస్వతి దేవిని దుర్గ దేవిగా అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై దుర్గ దేవిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు జ్ఞాన సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ అన్నపుర్ణయ్య, ప్రెసిడెంట్ డాక్టర్ కంజుల జగన్మోహనరెడ్డి కోరారు.

## 13న రామ్ ప్రసాద్ స్కాన్ సెంటర్ ప్రారంభం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నిమ్మతోటలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాస్పిటల్ వెనుక ఈ నెల 13న (ఆదివారం) రామ్ ప్రసాద్ స్కాన్ సెంటర్ను ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ ఎస్. రామ్ ప్రసాద్ తెలిపారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, అద్దంకి ఎమ్మెల్యే మాలకొండయ్య, సీనియర్ ఫిజీషన్ డాక్టర్ మర్రి పెద్దయ్యాలు రామ్ ప్రసాద్ స్కాన్ సెంటర్ ను ప్రారంభిస్తారని డాక్టర్ ఎస్. రామ్ ప్రసాద్ తెలిపారు. కావున పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరు కావాలని డాక్టర్ రామ్ ప్రసాద్ కోరారు.

## రేపు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎం.వి.రెడ్డి కంటి వైద్యశాల సౌజన్యంతో నరసరావుపేట పట్టణం లోని ఇస్లాంపేట శ్రీ గిరి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రేపు(అనగా శనివారం) ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్, ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్ వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పేద ప్రజల కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొందరికి ఉచితంగా మరికొందరికి రాయితీపై కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని ఆపరేషన్లు అవసరమైన వారికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా రాయితీపై ఆపరేషన్లు చేస్తామని ఎంవి రెడ్డి ఐ హాస్పిటల్ అధినేత డాక్టర్ ముద్దం వివేకానంద రెడ్డి తెలిపారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు ఎన్నో ఏర్పాటు చేశామని వేలాది మందికి కంటి శస్త్ర చికిత్సలు విజవంతమయ్యాయన్నారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను కంటి ఆరోగ్య అవగాహన సదస్సులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శాంతి ఆశ్రమ ట్రస్ట్ వినుకొండ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత నిత్య అన్నదాత పూజ శ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సు లతో మండలంలోని విటమరాజు పల్లి సాయి బృందావనం (చిన్న షిరిడి) ఈ సందర్భంగా ట్రస్ట్ వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు రాజశ్యామల యాగం మరియు గురూజీ చేతుల మీదగ ప్రతిరోజు కుంకుమ పూజ జరుగును మరియు పూజ శ్రీ హిమాలయ గురువు బాబా తొమ్మిది రోజులపాటు ఈ సర్వలోక కళ్యాణం కొరకై మౌన దీక్షలో ఉంటారని ఎనిమిదవ రోజు ఈ రోజు ప్రత్యేక గురూజీ చేతుల మీదుగా మణిద్వీప ప్రతిష్ట పూజ మరియు దుర్గాదేవి పూజ నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు నుండి గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం నవగ్రహ మండపారాధన యోగిని మండపారాధన 108 శ్రీ చక్ర కలశ స్థాపన అమ్మవారి విగ్రహ స్థాపన శ్రీ చక్ర మెరుగు మూడు అడుగులు స్థాపన అభిషేకములు పూజా పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తొమ్మిది రోజులు తీర్థప్రసాద వితరణ మరియు విజయదశమి రోజున భారీ అన్నసంతర్పణ కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండ్యాల మోహన్ రావు, పెండ్యాల పుల్లారావు,కాశి పప్పు, రావురి సుధాకర్, తాతా రమేష్,మునిరెడ్డి జోగిపర్తి స్వామి సత్య సురేష్ జెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకు కేసు సీఐడీకి అప్పగింత

### విచారణ చేపట్టిన సీఐడి అధికారులు






**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట, నరసరావుపేట ఐసీఐసీఐ బ్యాంకు శాఖల్లో జరిగిన అక్రమాలపై సీఐడీ విచారణ చేపట్టింది. ఫిక్స్డ్ డిపాజిట్లు ఉన్న బాధితులను మోసం చేసిన వ్యవహారంలో చిలకలూరిపేట బ్యాంకు సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. గురువారం బ్యాంకు చేరుకున్న సీఐడీ అధికారులు బ్యాంకును మూసివేసి అంతర్గత విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఖాతాదారుల ఎఫ్‌డీలు దారి మళ్లించడంలో ఉన్న పాత్ర, ఎంత మొత్తంలో నగదు దారి మళ్లించారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా సీఐడీ ఏఎస్పీ సీహెచ్ ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల8న సీఐడీ ప్రధాన కార్యాలయంలో సంబంధిత విషయమై కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం కేసును గుంటూరు సీఐడీ కార్యాలయానికి బదిలీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాము ఇక్కడికి వచ్చి విచారణ నిర్వహిస్తున్నామన్నారు. తమ విచారణలో ఇప్పటి వరకు 72 మంది ఖాతాదారులకు సంబంధించి రూ.28కోట్లు గోల్మాల్ జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. 2021 నుంచి ఇక్కడ బ్రాంచి మేనేజర్ గా పనిచేసిన దూడ నరేష్ చంద్రశేఖర్, మరో ఇరువురు కలసి ఈ కుంబకోణానికి పాల్పడినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఇక్కడ పనిచేసిన అనంతరం నరేష్ చంద్రశేఖర్ నరసరావుపేట, విజయవాడలోని భారతీనగర్ బ్రాంచిలలో మేనేజర్ పనిచేశాడన్నారు. విజయవాడలో పనిచేస్తున్న సమయంలో అతని అవకతవకలు వెలుగు చూసి ఈ ఏడాది జులైలో బ్యాంకు అతనిని విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల చిలకలూరిపేట బ్రాంచిలో జరిగిన అక్రమాలు వెలుగు చూడటంతో సీఐడీ కేసు నమోదు చేసిందన్నారు. ఇంకా ఎవరైనా బ్యాంకు సిబ్బంది ఈ వ్యవహారంలో ఉన్నారా లేరా అనేది విచారణలో తేలాల్సి ఉందన్నారు. వారం, పది రోజుల్లో విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్నారు.

# మద్యం టెండర్లకు దరఖాస్తుల వెల్లువ



**ఈపూరు, మేజర్ న్యూస్ :** నూతన మద్యం విధానంలో భాగంగా ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాల్లో మొత్తం తొమ్మిది మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేట్లో ఎక్కడికైనా అప్లికేషన్లను ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ విధానంలో ఇంటర్నెట్ సెంటర్లలో కూడా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఇందుకు సంబంధించి ఏమైనా సమాచారం కావలసినవారు ఎక్సైస్ స్టేషన్లో సంప్రదించి సమాచారం పొందవచ్చున్నారు.అదేవిధంగా సందేహాల నివృత్తి కోసం హెల్ప్ లైన్ నెంబర్ 040-424 25520 ని సంప్రదించాలన్నారు.ఇప్పటివరకు ఈపూరు స్టేషన్ పరిధిలో రొంపిచర్ల మండలానికి 29 దరఖాస్తులు,బొల్లాపల్లి మండలానికి 73 మరియు ఈపూరు మండలానికి 64 దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయన్నారు.కావున ఆసక్తి ఉన్నవారు ప్రతి అప్లికేషన్ కు 2లక్షల రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైనా దరఖాస్తు చేసుకోవచ్చని అదేవిధంగా ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్ని దరఖాస్తులు అయినా వేసుకోవచ్చని తెలియజేశారు.ఈ నెల 11వ తేదీ దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ అని తెలిపారు.ఏ మద్యం దుకాణానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తదితర వివరాలు సంబంధిత వెబ్ సైట్ లో తెలుసుకో వచ్చని చెప్పారు.

## ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం తగదు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదువుతున్న విద్యార్థు లకు నీట్ - ఐఐటి శిక్షణను ఉచితంగా నారాయణ విద్యా సంస్థ ద్వారా ఇస్తున్నామని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ తెలియజేయటం విడ్డురంగా ఉందని ఎస్ ఫ్ ఐ పల్నాడు జిల్లా కమిటీ కన్వీనర్ కోట సాయి కుమార్ అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో శిక్షణ ఇవ్వడాని ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలోనే నీట్ - ఐ ఐ టీ లలో ఉచితంగా శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజంగా పేద విద్యార్థుల పట్ల ప్రేమ ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాకు ఒక సెంటర్ను ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిష్ణాతులైన అధ్యాపకులు ఉండి కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థకు శిక్షణ బాధ్యత ఇవ్వడం అంటే ప్రభుత్వం చేతకానితనాకి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నెల్లూరు, కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ ప్రక్రియను ప్రారంభించిందన్నారు.

# పల్లెలు, గ్రామీణ ప్రాంత రోడ్లకు పండగే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పల్లెలు, గ్రామీణ రోడ్లకు ఈ దసరా నుంచి మొత్తం పండగ వాతవరణే అన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. పట్టణాలు, గ్రామాల్ని కలిపి రోడ్ల నుంచి గ్రామాల్లో అంతర్గత మార్గాల వరకు అన్నింటికీ కూటమిప్రభుత్వం కొత్తరూపు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. యడ్లపాడు మండలం బోయపాలెం-సంగంగోపాల పురం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. రూ.45 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ సీసీ రహదారిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అన్ని వసతులు, చుట్టూ కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన భవనాలతో ప్రతిష్ఠాత్మకమైన గురుకుల పాఠశాల ఇక్కడ ఉండడం పేదవిద్యార్థులకు వరమన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే ఇలాంటి వసతులున్న గురుకులం మరెక్కడా లేదన్నారు. త్వరలోనే ఈ పాఠశాల స్థాయి ప్లస్ టూకి పెరగనుందన్నారు. ఇక్కడ వెయ్యిమంది పిల్లలు చదువుకునేందుకు, వసతి ఉన్నాయని, పాఠశాలకు వెళ్లేందుకు రహదారి నిర్మాణం చేయాలని విద్యార్థులు కోరిన పిమ్మట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహకారంతో రూ.45 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. మొదటి విడతగా సీసీ రహదారి నిర్మాణం చేపట్టామని, రెండో విడతలో మిగిలిన దాన్నీ పూర్తి చేస్తామన్నారు. బోయపాలెం-చెంఘీజ్‌ఖాన్ పేట రహదారిని జాతీయ రహదారిలో పెడుతున్నామని, అది కూడా రెండు వరుసల రహదారి వేసేలా వీలైనంత త్వరగా మంజూరు చేస్తామన్నారు. జాతీయ రహదారి నుంచి గురుకుల పాఠశాలకు కాలికి మట్టి కాకుండా వచ్చే విధంగా సీసీ రహదారి నిర్మాణం చేస్తున్నామన్నారు. రహదారి, పాఠశాల భవనాలు, సౌకర్యాలు, ప్రిన్సిపల్, సిబ్బంది అన్నీ బావుండి పిల్లలను బాగా చూస్తే నమ్మకం పెరిగి మరింతమంది వస్తారన్నారు. ఇటీవల ఇక్కడ కొంత మంది పిల్లలు బయట కు పోవడం, సిబ్బందిపై చర్యలకు సిఫార్సులు చేశారని, ఉన్న సిబ్బందిలోనూ కొంత మార్పు రావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు సరిపడినంత మంది ఉంటేనే ప్రిన్సిపల్‌తో పాటు సిబ్బందికి జీతాలు వస్తాయని, వారు లేకపోతే జీతాలు వచ్చే పరిస్థితి కూడా ఉండదన్నారు. నెల లోపే సీసీ రహదారి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇక్కడే ఉన్న 2 ఎకరాల్లో నివాస స్థలాలు ఇస్తే ఇళ్లు కట్టుకుంటామని బోయపాలెం ప్రజలు కోరారని, వీలైనంత త్వరగా ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం తరఫునే ఇళ్లు మంజూరు చేయించి కట్టించి ఇస్తే ఇక్కడ ఉన్న పాఠశాలకు అండగా ఉండటంతో పాటు ఈ పాఠశాల ఇంకా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.

# మేజర్ కాలువ మరమ్మతులకు శంకుస్థాపన

**పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, ఎమ్మెల్సీ జంగా..**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామం ఆంజనేయులు స్వామి గుడి వద్ద నాగార్జునసాగర్ కుడి కాలువ ఆకురాజుపల్లి మేజర్ కాలువ మరమ్మత్తులకు ఎమ్మెల్యే యరపతినేని ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు , మరియు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ 21.726 కిలోమీటర్ల విస్తీర్ణంలో కలిగి ఈ ఆయకట్టు ద్వారా 24,984 ఎకరాల సాగు భూమికి నీరు అందించడానికి కాలువ వద్ద పనులు ప్రారంభించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇ ఇ వై. శ్రీహరి డి ఇ ఇ మురళీధర్ ,వ్యవసాయ ఇరిగేషన్ శాఖ అధికారులు, పిడుగురాళ్ల పట్టణం, మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలలోని మండలం, గ్రామ స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనడం జరిగింది.

## 'చిట్టి చిట్టి కమలాలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో చిట్టి చిట్టి కమలాలు పుస్తకాన్ని పట్టణ ప్రముఖ ఆధ్వర్యంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారులు మరియు సిబ్బంది ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుని శాలువాకప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి మెమంటోను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాపలావాయి విజయకుమార్, పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు ఎటువంటి తప్పు చేయకపోయినా తొలగించడం అన్యాయమని పల్నాడు జిల్లా ఎంసిపిఐ (యు) కార్యదర్శి షేక్ మొహిద్దీన్ భాష అన్నారు. తొలగించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్షిణ్యముగా ఆగస్టు ఒకటవ తేదీ నుండి మున్సిపల్ కమిషనర్ విధులనుండి తొలగించర్నారు. అన్యాయంగా తొలగించిన ఉద్యోగులను వెంటనే విధులలోనికి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వారికి రావలసిన జీతభత్యములను కూడ వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే వారి ఉద్యోగాలకు భద్రతను కల్పించాలని తెలిపారు. గత పది రోజుల నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలన్నారు. కక్షపూరితమైన చర్యలను వదలాలని వైసీపీ గవర్నమెంట్ లో తీసుకున్నారు కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వంలో వారిని తొలగించి కొత్తవారిని పెట్టుకోవాలని ఆలోచన విరమించుకోవాలని సూచించారు. వారికి మద్దతుగా ఏఐసిటియు ఎంసిపిఐయు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య పల్నాడు కార్మికులకు మద్దతుగా వారి సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమానికి తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీ ఐ టీ యు నాయకులు సిలర్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా మరణం దిగ్భ్రాంతి కలిగించింది

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భారతదేశం గర్వించదగిన రతన్ టాటా మరణం చాలా బాధాకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం అయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రతన్ టాటా హాస్పిటల్ కి వెళుతూ నేను ఆరోగ్యంగా ఉన్నాను తిరిగి ఇంటికి వస్తానని మాట్లాడిన మాటలు వింటే నిజంగా కోలుకొని ఇంటికి వస్తారని భావించామన్నారు. 87 సంవత్సరాల వయసులో ఇప్పటికీ ఎంతో యాక్టివ్గా పని చేస్తూ టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో సుమారు 8 లక్షల మంది ఉద్యోగస్తులకు ఉపాధి కల్పించారన్నారు. టీ పొడి మ్యాను ఫ్యాక్చరింగ్ దగ్గరనుంచి విమాన యాన సంస్థల వరకు నిర్వహిస్తూ ఎయిర్ ఇండియా సంస్థను కొని ఈరోజు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగిన విషయం మన అందరికి తెలిసిన విషయమన్నారు. మొట్టమొదటి నుంచి వారి తండ్రి కానీ వారు కానీ భారతదేశం అభివృద్ధి కోసం, ఈ దేశం ముందుకు నడవడం కోసం వాళ్ళు పెట్టిన వ్యాపార సంస్థలు గాని, అలాగే చిన్న కారు న్యానో నుంచి లగ్జరీ కారు వరకు టాటా సంస్థ మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తున్నారు. ప్రతి ఇంట్లో టాటాకు సంబంధించిన ఏదో ఒక వస్తువుంటుంది అంటే వారి గొప్పతనం అర్థం చేసుకోవచ్చన్నారు. రతన్ టాటా దేశానికి చేసిన సేవలు చాలా గొప్పవి కొనియాడారు. అలాంటి వ్యక్తి ఈరోజు చనిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని చెప్పారు. రతన్ టాటా సంస్థలని ఆయన వారసులు కొనసాగించాలని ఆశిస్తునానన్నారు. ఆయన ఆశయాల్ని ముందుకు తీసుకు వెళ్లే విధంగా వారు పనిచేయాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాన్నని పేర్కొన్నారు.

## రతన్ టాటా మృతికి ఎమ్మెల్యే అరవింద సంతాపం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భారత్ ఒక దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటాను కోల్పోయిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. రతన్ టాటా మృతి పట్ల అయన గురువారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ రతన్ టాటా చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సంపాదించిన ప్రతి పైసా తిరిగి దేశంలోని పేదవాడి బతుకు మార్పుటానికి ఉపయోగించిన గొప్ప మానవతా మూర్తి రతన్ టాటా అని కొనియాడారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో శ్రీనివాసరెడ్డి..



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి యన్ శ్రీనివాస రెడ్డి తనిఖీ చేయటం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలు పరిశీ లించారు. ఎవరైనా ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియచేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతు లకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. అలాగే రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియ జేశారు.

## తలసీమియాతో బాధపడుతున్న చిన్నారికి రూ.10 లక్షల సాయం



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** తలసీమియాతో బాధపడుతున్న చిన్నారి వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం తరపున రూ. 10లక్షల సాయం అందించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆ మొత్తం చెక్కును గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. చిలకలూరిపేట పట్టణానికే చెందిన దూపాటి రవిబాబు, రోజారాణి దంపతుల కుమార్తె విజయకుమారి కొంతకాలంగా తలసీమియా తో బాధపడుతుంది. ఆ విషయం స్థానిక నాయకులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రత్తిపాటి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. దానికి సంబంధించిన చెక్కును చిన్నారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి పాత్ర చెప్పలేనిదన్నారు. కష్టంలో ఉన్నారు అని ఎవరైనా అర్జీ పెట్టుకుంటే చాలు మానవత్వంతో స్పందించి సహాయం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ప్రెసిడెంటు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం రతన్ టాటా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రతన్ టాటా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అనునిత్యం సామాన్యులు మధ్యతరగతి ప్రజల బాగు గురించి ఆలోచించరన్నారు. టాటా గ్రూప్ సేవా కార్యక్రమాల కొరకు వారి ఆదాయములో 66 పర్సెంట్ ఉపయోగించి సేవ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. రతన్ టాటా మరణం దేశానికి చాల నష్టమని అది ఎవరు పూడ్చలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం భాష సీదా, కృష్ణ, ఇమ్మాన్యుల్, స్వర్ణ శ్రీను, ప్రవీణ్, కాజా, రవిప్రకాష్, ప్రసాద్, నాగార్జున కొండలు తదితరులు పాల్గొన్నారు,

# ఒక మంచి మద్యం పాలసీని నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసింది

**ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత పలు రాష్ట్రాల్లో అధికారులు పర్యటించి రాష్ట్రంలో ఒక మంచి మద్యం పాలసీని ప్రవేశపెట్టిందని నరసరావుపేట ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణం లోని ఎక్సయిజ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం నూతన మద్యం పాలసీ టెండర్లను ఆన్లైన్,ఆఫ్ లైన్ లలో అప్లై చేసుకోవచ్చన్నారు. కేవలం 5 నిమిషాల్లో రాష్ట్రంలో ఎక్కడికయినను మద్యం టెండర్లు వేయవచ్చని తెలిపారు. రాష్ట్రంలో తక్కువ టెండర్లు పడిన జిల్లాల్లో పల్నాడు జిల్లా కూడా ఉందన్నారు. జిల్లాలో 129 మద్యం దుకాణాలకు గాను 1677 దరఖాస్తులు నమోదు అయ్యాయన్నారు. గతంలో మద్యం వ్యాపారం చేసిన వాళ్ళే వారి స్వార్థం కోసం టెండర్ల పై అపోహలు సృష్టిస్తున్నారు. మద్యం టెండర్లపై వస్తున్న పుకార్లలో వాస్తవం లేదన్నారు. తప్పుడు పుకార్లు పుట్టించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం విధానంపై ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉందని తెలిపారు. ఈనెల 14న నరసరావు పేటలోని టౌన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా లాటరీ తీస్తామని చెప్పారు. లైసెన్స్ వచ్చినవారికి అన్ని శాఖల అధికారులు రక్షణ కల్పిస్తారన్నారని పేర్కొన్నారు. ఎవరైనా సరే టెండర్లు స్వేచ్ఛగా వేసుకోవచ్చని తెలిపారు.

## ప్రమాదపు అంచున ఎంపీడీవో కార్యాలయం



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక మండల డెవలప్మెంట్ కార్యాలయంలోని విద్యుత్ తీగలు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి నూతన భవనం నిర్మించినప్పటికీ పాత భవనంలో నుండే విద్యుత్ సరఫరా చేస్తున్నారు.మీటర్ వద్ద నుండి సర్వీస్ తీగ తోపాటు మరికొన్ని వైర్లు బయటకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. అంతేకాకుండా పాత భవనం కావడంతో వర్షం పడితే గోడలు వెంట నీరు కారుతుంది. దాని వలన గోడలకు విద్యుత్తు ప్రసరించే ప్రమాదం ఉన్నది. కావున పెద్ద ప్రమాదం జరగక ముందే వైర్లను సరి చేయాలని కార్యాలయానికి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలు గురించి 26వ వార్డులో పర్యటన



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని 26వ వార్డులో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, వార్డు అధ్యక్షుడు షేక్ సైదా పర్యటించారు. ఈ సందర్భంగా 26వ వార్డు అధ్యక్షులు షేక్ సైదా, పర్వతనేని శ్రీధర్ భవాని నగర్, రజక కాలనీ, మరియు యరపతినేని నగర్ వార్డులో ఉన్న సైడ్ కాలువల గురించి, సిమెంట్ రోడ్ల గురించి, స్ట్రీట్ లైట్లు గురించి, మంచినీటి సమస్యల గురించి ప్రజల సమస్యలను కమిషనర్ చెప్పడం జరిగింది. కమిషనర్ శ్రీధర్ ప్రజల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. మరి కొన్ని సమస్యలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 26వ వార్డు అధ్యక్షులు షేక్ సైదా, వార్డు ఉపాధ్యక్షులు నిడుబ్రోలు రామయ్య, నెకరికంటి శివ, రావెళ్ల సాంబశివరావు, మోమిన్ సైదా, యడ్ల రమేష్ బాబు, టైలర్ జానీ, రాపోలు లక్ష్మణ్, రాయదుర్గం గోపి, 27వ వార్డు అధ్యక్షులు కుంచపు గంగరాజు, 255 బూత్ ఇంచార్జి రాంబాబు, 256 బూత్ ఇన్చార్జ్ నాగలింగేశ్వరరావు 26వ వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డు పెరల్స్ కళ్యాణమండపంలో పాస్టర్ కొండేపోగు ఆచ్చారావు కుమారుని వివాహ మహోత్సవ వేడుకలలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కందుల ఎజ్రా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గరం మూర్తి, ఉడుముల పెద్దిరెడ్డి, అచ్యుత రావు తదితరులు పాల్గొన్నారు.

## 300 మంది బాలికలచే సరస్వతి పూజ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** బోస్ బొమ్మ సెంటర్ సన్నిధి వారి వీధి లో శ్రీ శంకర సత్సంగం ఆధ్వర్యంలో శ్రీ శుద్ధ చైతన్య నంద స్వామి వారి శిష్యులచే సన్నిధి ఆంజనేయులు నరసమ్మ వారి కుటుంబ సభ్యులు సహకారాలతో గత ఏడు రోజులుగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో వైభవపేతంగా నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం తెలగంశెట్టి పావని దేవి ఆధ్వర్యంలో 300 మంది బాలికలచే సరస్వతి పూజ మరియు కన్యలచే కుంకుమార్చన కార్యక్రమం నియమ నిబంధనలతో కనుల పండగగా నిర్వహించారు. శ్రీ శంకర సత్సంగం నిర్వహకులైన మహిళ భక్తులచే 300 మంది కన్యలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అన్న రామకోటయ్య సన్నిధి శ్రీనివాసరావు, దోకిపర్తి. బాబు, చితిరాల. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గా దేవికి విశేష పూజలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవరోజు గురువారం శ్రీదుర్గాదేవికి భక్తులు పూజలు నిర్వహించారు. పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణ దేవిని శ్రీదుర్గాదేవిగా అలంకరించి పూజించారు. శ్రీ లలితా సహస్ర నామాలతో అష్టోత్తర శతనామావళితో కుంకుమపూజ చేసారు. తొమ్మిది సంవత్సరాల లోపు బాలికలకు నవదుర్గలుగా భావించి శ్రీబాల పూజ చేసారు. అధిక సంఖ్యలో మహిళలు, బాలికలు కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# యువత కొట్టే దెబ్బకు వైకాపా మళ్లీ లేవకూడదు : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత కొట్టే దెబ్బకు మళ్లీ వైకాపా లేవకూడదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నప్పుడే జగన్ లాంటి నియంత కొమ్ములు వంచిన యువతరం, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలతో ఆ పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని కోరారు. ఉద్యోగాల్లేకుండా, ఉపాధి లేకుండా అయిదేళ్ల పాటు సాగించిన విధ్వంసపు పాలనను దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్క రు ఓట్లు నమోదు చేసుకుని మార్పును బలపరిచేందుకు కూటమి అభ్యర్థిని గెలించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు సంబంధించిన దరఖాస్తులను గురువారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పంపిణీ చేశారు. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు పరిశీలకులుగా పార్టీ నాయకులు పంచుమర్తి భూపతిరావు, పాములపాడు శ్రీనివాసరావు, నల్లబోతు శ్రీనివాసరావు, రఘురావు నాయుడు, సైదారావు, రాంకోటేశ్వరరావును నియమించారు. వినుకొండ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి ఓటు నమోదు దరఖాస్తులను అందజేశారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ యువత, కూటమి సానుభూతి పరులను ఎవరూ మిగిలిపోకుండా ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు స్పందించి పట్టభద్రులంతా నమోదయ్యేలా చూడాలన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతోనే డీఎస్సీకి ఏర్పాట్లు, ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలకు చేస్తున్న కసరత్తు, నైపుణ్య గణన, నైపుణ్యాభివృద్ధి చేస్తున్న కృషిని యువత అందరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు యార్లగడ్డ లెనిన్, పట్టణ తెదేపా అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, శావల్యాపురం, వినుకొండ రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, మాదినేని ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మహిళ రక్షణ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన మహిళలకు కలిగి ఉండాలని వెలుగు ఎపియం జొన్నకూటి సమాధానం తెలియజేశారు. ధూళిపాళ్ల గ్రామంలో ఉన్న వెలుగు కార్యాలయంలో మండల స్థాయి మహిళా హక్కుల రక్షణ చట్టాలపై జరిగిన అవగాహన సదస్సు డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఏపీఎం జొన్నకూటి సమాధానం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మొట్టమొదటి నుంచి వారికి విద్యాబుద్ధులు నేర్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలన్నారు. డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్పమాట్లాడుతూ మహిళలకు ఉన్న 22 రకాల సెక్షన్స్ గురించి కనీస అవగాహన ఉండాలన్నారు. వెంకటరమణ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు చట్టం, అక్రమ రమాణాచట్టం, పని ప్రదేశంలో మహిళలకు ఇబ్బందు లు ఎదుర్కొన్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే నిదని చట్టాలు ఉన్నాయని, లైంగిక వేధింపుల చట్టం, గృహహింస, దిశ చట్టం, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిసిలు డి.సతీష్, రామాంజమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి : నగరం మేయర్ పిలుపు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో పారిశుధ్యం మరియు ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. నగర పాలక సంస్థ నందు నూతన సి.యం.హెచ్.ఓ గా బాధ్యతలు చేపట్టిన శోభారాణి గారు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గారిని సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కూడా వారిని సాదరంగా ఆహ్వానించి, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ముఖ్యంగా మురికివాడల్లో పారిశుధ్యం మరియు ప్రజారోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## పొదుపు సభ్యుల జీవనోపాధిని మెరుగుపరచాలి : వెలుగు ఏపీఎం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పొదుపు సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపడేలా సీసీలు, వివో ఏలు కృషి చేయాలని వెలుగు ఏపిఎం బాలస్వామి అన్నారు. గురువారం ముప్పాళ్ళ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సమాఖ్య ఈసీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉన్నతి కార్యక్రమం జిల్లా రిసోర్స్ పర్సన్ జీవన్, ఇతర సభ్యులు కనకారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ పొదుపు సంఘాల సమావేశాలు నిర్వహించటం, పుస్తకాల నిర్వహణ, శ్రీనిధి, ఉన్నతి పథకాల రుణాల చెల్లింపులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీసీలు ఉమామహేశ్వరరావు, మూర్తి, సౌభాగ్యం, మండల సమాఖ్య కార్యదర్శి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నివాళులు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** దేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికి, కోట్లాదిమంది యువతకి స్ఫూర్తి నింపి, దేశ ఆర్థిక యువనికలో టాటా గ్రూప్ ముద్రవేసిన పద్మ విభూషణ్ శ్రీ రతన్ టాటా జీవితం ఆదర్శప్రాయమని ఆయన మరణం భారతదేశానికి తీరని లోటని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ఆర్థిక పురోగతికి రతన్ టాటా చేసిన సేవలు చిరస్మరణీయమని కొన్ని లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టీ నుంచి ట్రక్కుల వరకు ఇలా ఎన్నో ఉత్పత్తులను, వ్యాపారాలను నెలకొల్పడంలో టాటా వ్యాపార సామ్రాజ్యం విస్తరించడం లోరతన్ టాటా ప్రధాన భూమిక వహించారన్నారు. ఆయన లక్షల కోట్ల సంపద సృష్టించడమే కాకుండా తన సంపదను పేద ప్రజల అభ్యున్నతికి టాటా ట్రస్ట్ ద్వారా దానం చేసిన మహానీయుడు రతన్ టాటా అని నంబూరు శంకరరావు పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఒక స్ఫూర్తి కావాలని నేటి యువత ఆయన జీవితాన్ని, ఆశయాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరుతూ ఆయన మృతికి నివాళులర్పించారు.

## అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా జగన్‌లో మార్పు శూన్యం



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** తన విధానాలతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చి తాము ఓడిపోయామన్న నిజాన్ని విస్మరించి పదే పదే వైఎస్సార్ సీపీ అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు ఈవీఎంల ట్యాంపరింగ్ అంటూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ తన ఓటమికి ఈవీఎంల వ్యవహారంలో అవకత వకలు జరిగాయని గతంలో పలుమార్లు జగన్ ఆరోపణలు చేశారని, తాజాగా ఏపీ లాగానే హర్యానా ఎన్నికల ఫలితాలు కూడా ప్రజాబి ,ప్రాయాన్ని గందరగోళానికి గురిచేస్తున్నాయని, ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ల వినియోగంపై ఆలోచిం చాలని కోరటం ప్రజాభిప్రాయాన్ని గౌరవించని మనస్తత్వానికి అద్దం పడుతుం దన్నారు. జగన్ ఆలోచన విధానానికి మద్దతుగా ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఏపీ ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించటం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ఆరోపించారు.

## నేటి వరకు మద్యం టెండర్ల గడువు పెంపు



**మాచర్ల మేజర్ న్యూస్:** మద్యం షాపుల టెండర్ల దరఖాస్తుకు ఈనెల 11 వతేదీ సాయంత్రం 7 గంటల వరకు ప్రభుత్వం గడువు పెంచిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డా. కె.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లకు ముందుకొచ్చిన వారు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చుని, దరఖాస్తు దారులపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. మాచర్ల పిఎస్ లో ఇప్పటివరకు 250 మంది టెండర్లు వేయడం జరిగిందన్నారు. పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి. సూర్య నారాయణ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ పల్నాడు జిల్లా కె.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు చేసిందే రూ.203 కోట్లయితే రూ.534 కోట్ల దోపిడీ ఎలా?: ఎమ్మెల్యే జీవీ



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** ఇటీవల విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఖర్చు చేసిందే రూ.203 కోట్లు అయితే రూ.534 కోట్ల దోపిడీ ఎలా సాధ్యమని, జగన్ రెడ్డి, వైకాపా నేతల్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. నాడు వరద బాధితుల్ని ఆదుకోవడానికి ఏమాత్రం చేతులు రాని జగన్ సాయంపై మాత్రం పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు అభివృద్ధి నివేదికలతో పాల్గొన్నారు. మండలంలోని పలు సమస్యలపై చర్చించి శాఖల వారీగా అధికారులందరికీ ఎమ్మెల్యే జీవీ దిశానిర్దేశం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసి పనిచేసి బొల్లాపల్లి మండలాభివృద్ధికి తోడ్పాడాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి జగన్ ఈ దుర్మార్గపు దుష్ప్రచారాలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి రూ.కోటి విరాళం ప్రకటించడమే ప్రజలకు విడ్డూరంగా కనిపించిందని, ప్రకటించిన విరాళంలో రూపాయి కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. విపక్షంగా జగన్ ఎన్ని తప్పుడు ఆరోపణలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధిపైనే దృష్టి పెట్టి పని చేస్తోందన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఈ నెల 14 నుంచి 20 వరకు పండగ వాతావరణంలో పల్లె పండగ నిర్వహించ చబోతున్నామన్నారు. సిమెంట్ రహదారులు వేయడం, డ్రైనేజీలు నిర్మాణం చేస్తామన్నారు. ఒక్కఛాన్స్ అన్న మాటకు ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే వైకాపాను జీవితకాలం లేవకుండా చేసింది జగనే అని, జగన్ రెడ్డి ఆంధ్రాలో పార్టీ దుకాణం మూసేసి ఏ పాకిస్థాన్‌లో, అఫ్ఘనిస్థాన్‌లో పోటీ చేస్తే మేలన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డిని ఎవరూ నమ్మేపరిస్థితి లేదన్నారు. జగన్‌రెడ్డి, ఆయన పార్టీ కథ ఆంధ్రప్రదేశ్‌లో ముగిసిన అధ్యాయమన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జరిపాల గోవింద నాయక్, నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిసెట్టి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాహనలు దొంగతనాలు చేస్తున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాహనాలు దొంగతనాలు చేస్తూ జల్సాలకు అలవాటుపడ్డ ముగ్గురిని పిడుగురాళ్ల పోలీసులు అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి 7 మోటార్స్ బైక్ లు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. దొంగల నుండి స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు 8 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేసే వారిని ఆ క్రమంలో వీరిని గతంలో పిడుగురాళ్ల పోలీసులు అరెస్ట్ చేసి గురజాల సబ్ జైలుకు పంపించారని, అలాగే ఆ తర్వాత దొంగతనాలు చేస్తూనే నేర చరిత్రకు అలవాటు పడ్డారని అన్నారు. వీరు హైదరాబాద్ వనస్థలిపురం, పిడుగురాళ్ల ఆర్టీసీ బస్టాండ్, పిడుగురాళ్ల వున్నం ఆసుపత్రి వద్ద, హైదరాబాద్ నర్సెట్ పల్లి పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేశారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. దర్యాప్తుకు సహకరించిన అధికారులను సీఐ వెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివ నాగరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్‌కు నలుగురు విద్యార్థులు ఎంపిక



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని కారంపూడి రోడ్డులోని చాణిక్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశం నందు కోచ్ శర్మ మాట్లాడుతూ స్కేటింగ్ క్రీడ విభాగంలో రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు మా చాణిక్య అకాడమీ విద్యార్థులు ఎంపికైనట్లు మరియు ఈనెల 7,8 తేదీల మంగళగిరి లో జరిగిన జిల్లా స్థాయి స్కెటింగ్ పోటీలలో తమ అకాడమీ చాణిక్య నుండి మొత్తం 8మంది హాజరు కాగా అందులో నలుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. క్రీడల్లో గెలుపొందిన గోల్డ్ ,సిలవర్ ఏడూ బ్రంజ్ లు సాధించారు . వచ్చే నెల కాకినాడలో జరగబోయే రాష్ట్ర సాయి స్కేటింగ్ క్రీడా పోటీలలో గెలుపొందిన ఈ నలుగురు పాల్గొంటారని వివరించారు. తమ అకాడమీ ప్రారంభించిన అతి తక్కువ సమయంలోనే ఇటువంటి విజయాలు పొందడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని క్రీడల్లో గెలుపొందిన తనీష్, మహమ్మద్, వసీ, పవన్, వెంకట్ రెడ్డి,లను వారి తల్లిదండ్రులను అకాడమీ తరవున అభినందించరు. ఈ కార్యక్రమంలో చాణక్య స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ కంచర్ల నాగార్జున మరియు ఎస్.కె. అబ్దుల్ భాష, ఎం. శర్మ తల్లిదండ్రులు రేలా. వెంకటరెడ్డి. జి. ఉమా, తోమాటి. కాశీరావు, దేవి. రాయుడు, తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఆగ్రో ఫారెస్ట్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో అటవీ యేతర ప్రాంతంలో మొక్కల పెంపక క్రింద రైతులకు సిసి వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రైతులకు మొక్కల పెంపకంపై అవగాహన మరియు శిక్షణ ఇచ్చారు. దీంట్లో భాగంగా రైతులకు అగ్రో ఫారెస్ట్ మీద అవగాహన, శిక్షణ సదస్సులో ఉద్యాన వన మొక్కలు, అడవి జాతి మొక్కలను వ్యవసాయ భూమిలో నాటితే దానివల్ల వచ్చే ఉపయోగాలను, అదనపు ఆదాయం గురించి రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి బాలయ్య మాట్లాడుతూ ఇది రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విహెచ్‌వి వై.నాగరాజు, సీ సీ అనిల్, మణికంఠ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతులు సొంత ఖర్చుతో నాచు తొలగింపు



**ఈపూరు మేజర్ న్యూస్ :** పెరుమాళ్ళపల్లి మేజర్ కాలువ దిగువ భూముల రైతులు స్వచ్ఛందంగా నాచు తొలగించే కార్యక్రమం చేపట్టారు.కాలువలో నాచు పేరుకుపోవడంతో పాటు,పిచ్చి కంప కూడా అల్లుకుపోయి ఉంది.దీని కారణంగా మెయిన్ కెనాల్ నుంచి మేజర్‌కి ఎన్ని నీటిని విడుదల చేసినప్పటికీ దిగువ భూములకు చేరకపోవడంతో దిగువ భూములలో పంటలు ఎండిపోతున్నాయి. దీనిని ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ రైతుల మొర ఆలకించే నాధుడు లేకపోయారు. కారణంగా పంట ఎండి పోతుండ దంతో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత డబ్బులు ఖర్చు పెట్టి జెసిబిల సహాయంతో నాచును తొలగించు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మేజర్ మీద పూర్తిగా నాచుని పిచ్చి కంపనీ తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## అవగాహనతోనే సుపరిపాలన సాధ్యం

▸ ముగిసిన ప్రజా ప్రతినిధుల శిక్షణా తరగతులు ▸ ఎంపీపీ జై బూన్ బి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ చట్టాలు, నిబంధనలు, సంక్షేమ పథకాలపై అవగాహనతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జై బూన్ బి అన్నారు. గత నాలుగు రోజులుగా మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు జరిగిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలతో మీ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండో విడతలో భట్లూరు, గుజ్జర్లపూడి, గోరంట్ల, కట్టమూరు, రెంటపాళ్ళ, పాకాలపాడు, ఫణిదం, కంకణాలపల్లి, ధూళిపాళ్ళ, భృగుబండ, కందులవారిపాలెం, గోగులపాడు గ్రామాల ప్రజా పరిషధులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాల అమలు గ్రామాల సమగ్ర అభివృద్ధి మీ అందరి సమిష్టి కృషితోన సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి ,పంచాయతీ కార్యదర్శిలు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతావని ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది

### రతన్ టాటాకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘనంగా నివాళి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పద్మవిభూషణ్ రతన్ టాటా మరణం నన్ను తీవ్రంగా కలిచి వేసింది. రతన్ టాటా లేని లోటు భారత దేశానికీ పూడ్చలేనిది గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.గురువారం రతన్ టాటా గారి మరణానికి చింతిస్తూ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎన్డియే కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రతన్ టాటా గారి జీవితం ప్రతి ఒక్కరి ఆదర్శం అన్నారు.ఈ దేశంలో అజాత శత్రువుగా ఉన్న ఎక్కయిక వ్యక్తి రతన్ టాటా, ఉప్పు నుండి ఉక్కు వరకు ప్రతి రంగంలో టాటా తన మార్క్ చూపి,అనేక పరిశ్రమలను భారతదేశంలో స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు.దేశానికీ ఎప్పుడు అవసరం పడిన కుడా, ముందుండే మానవతావాది రతన్ టాటా అని కొనియాడారు.ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని,ప్రతి సంవత్సరం కూడా ఆయనను స్మరించుకోవాలని, రతన్ టాటా గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుతల సాంబ, చింతకాయల వెంకట సాయి, సుభాని, అళ్ల హరి, దూదేకుల షాహిద్ బాబు, యస్. విజయ లక్ష్మి,బాషా, నంది సరస్వతి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో ఎన్టీఆర్ సుద్ధజల కేంద్రం పునఃప్రారంభం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైకాపా పాలనలో నిర్వహణ భారమంటూ నిర్లక్ష్యానికి గురై మూలకు చేర్చిన సుద్ధజల కేంద్రాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నేతలు గురువారం పున ప్రారంభం చేశారు.పెదకూరపాడు తాగునీటి చెరువు ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ హయాంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్,మాజీ ఎంపీపీలు బెల్లంకొండ గోపాలరావు,గల్లా బాబు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు,కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్,ఆంధ్ర ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి బుల్లిబాబు, ఉన్నవ గంగాధర్,బెల్లంకొండ శేషగిరిరావు,కాల్వ అప్పారావు, మొహిద్దీన్ బచ్చా గురువారం తిరిగి ప్రారంభించారు.పరికరాలు పూర్తిగా పాడవ్వటంతో రూ. 3లక్షల పైచిలుకు నిధులతో చొరవ చూపి శుద్దజల నీటి పథకాన్ని వినియోగంలోకి తెచ్చిన నేతల కృషిని గ్రామస్తులు అభినందించారు.5 రూపాయలకే 20లీటర్ల నీటిని అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలని నేతలు ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు.

## ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట



**తుళ్లూరు మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసులు చర్యలకు ఉపక్ర మించారు. కృష్ణా నది లోని ఇసుక రేవులలోకి వాహనాలు వెళ్లకుండా ఉద్దండ రాయునిపాలెం – లింగాయపాలెం మధ్య పోలీసులు గురువారం ప్రొక్లయినర్ తో కందకాలు తవ్వించారు.పోలీసుల గస్తీ ఉన్నప్పటికీ అక్రమార్కులు ఇసుకను తరలిస్తుండడంతో ఇప్పటికే బోరుపాలెం ఇసుక రేవు మార్గంలో కందకాలు తవ్వించారు.అదేవిధంగా ఉద్దండ రాయునిపాలెం – లింగాయపాలెం మధ్య సిఐ గంగా వెంకటేశ్వర్లు దగ్గరుండి కందకాలు తవ్వించారు.అనధికారికంగా ఇసుకను తరలించే వారిపై కేసులు నమోదు చేస్తామని,వాహనాలను స్వాధీనం చేసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## కాశీలో నృత్యప్రదర్శన చేసిన, తెనాలి కళాకారిణులు



**తెనాలి మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల్లో భాగంగా,ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశం ఐన, పవిత్ర కాశీ లోని గంగానది ఒడ్డున, తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ నాట్య గురువు ఏ. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళా కేంద్రం విద్యార్థులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. కాశీ విశ్వనాద్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో, హస్సి ఘాట్ లో అక్టోబర్ 6వ తేదీ నృత్య ప్రదర్శన ఇవ్వటం జరిగింది. అలాగే అక్టోబర్ 8వ తేదీన శ్రీ రామ జన్మభూమి లో అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ బోర్డు వారి ఆధ్వర్యంలో, బాలరాముని మందిరంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి రామ్ లల్లా మందిర్ వారి ప్రశంసలను పొందారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతి కం) మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్ అగ్రహారం శ్రీ సాయి మందిరంలో స్వరరాగ సుధ ఆధ్వర్యంలో గురు వారం దసరా మహోత్సవాల సందర్భంగా జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీ గాయకులు కేవీ సాయిబాబా శర్మ,కృష్ణకుమారి బృందం తమ గాత్రధారణ లో పలు భక్తి గీతాలనుశ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ తబలాపై షణ్ముఖ శర్మ వాద్య సహకారం అందించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సాయి పల్లకి ఉత్సవం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో మహాసమాధి మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం బాబా పల్లకి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో బాబా ఉత్సవమూర్తికి నగరోత్సవ నిర్వహించారు. పల్లకి ఉత్సవం విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు.అధికసంఖ్యలో భక్తులు పల్లకి ఉత్సవంలో పాల్గొన్నారు.

# వచ్చేస్తోంది..... ఈఎస్ఐ ఆసుపత్రి

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చొరవ

### పత్తిపాడు మండలం నడింపాలెం వద్ద భూసేకరణ








**గుంటూరు, మెడికల్:** గుంటూరుకు కేంద్ర ప్రభుత్వం 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేసింది. బుధవారం ఈఎస్ఐసీ 194వ సమావేశంలో ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయమై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆసుపత్రి కోసం భూసేకరణ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. గుంటూరు జిల్లాలో మిర్చి యార్డు, స్పిన్నింగ్ మిల్స్, కోకాకోల తదితర పరిశ్రమల్లో పనిచేసే దాదాపు 50 వేలమంది కార్మికులకు ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుంది. పత్తిపాడు మండలం నడింపల్లి లో సర్వే నంబర్ 110 ఓ లోని 6 . 5 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మాణానానికి భూసేకరణ చేపట్టారు. అనంతరం మూడేళ్ళలో కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయనుంది.

**పత్తిపాడు శాసనసభ్యుడు బుర్ల లిరామాంజనేయులు మాట్లాడుతూ** తన నియోజకవర్గ అభివృద్ధి కి ఈ ఆసుపత్రి ఎంతగానో దోహద పడుతుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ఎస్ ఐ ఆసుపత్రి కలగానే మిగిలిపోయింది అని ఆయన తెలియజేసారు. దేశంలోని ప్రతి ఒక్కరు బాగుండాలి.. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎన్నో రకాల పథకాలను అందుబాటు లో కి తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం కూడా ఉంది. దీని కింద లక్షలాది మంది ఉద్యోగులు పెన్షన్, ఉచిత వైద్యం పొందుతున్నారు. ఈ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ఈఎస్ఐ కార్డుల ను మంజూరు చేస్తుంది.ఈ కార్డు ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. ఈ కార్డు కలిగి ఉంటే ఏ వ్యాధి చికిత్స కోసమైనా డబ్బు ఖర్చు చేయాల్సిన పనిలేదు. కార్డు దారుని కుటుంబ సభ్యుల వైద్య చికిత్సకు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం ప్రభుత్వం చూసుకుంటుంది.. ఆ కార్డు ద్వారా ఇంకా ఎన్నో ఉపయోగాలున్నాయి.. పెన్షన్ కూడా వస్తుంది. ఉద్యోగి మరణిస్తే ఇఎస్ఐ కుటుంబ సభ్యులను విడిచిపెట్టదు. మృతుల కుటుంబ సభ్యులకు రూ 10 వేల వరకు ఇఎస్ఐ పెన్షన్ అందిస్తుంది. ఈ ఎస్ ఐ పథకం అన్ని కర్మాగారాలు, కార్యాలయాలు, షాపుల్లో నెలకు రూ 21 వేలు అంతకంటే ఎక్కువ సంపాదించే 10 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉంటె ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంలో ఉద్యోగి వేతనంలో యజమాని 3 . 25 % ఉద్యోగి నుంచి 0 . 75 % చందా కింద ఈ పథకంలో జమ చేస్తారు. ఈ ఎస్ ఐ సభత్యం ఉన్న ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్య సంరక్షణను అందిస్తుంది. చికిత్సకు అయ్యే ఖర్చుకు పరిమితి లేదు. పదవీ విరమణ పొంది, లేదా శాశ్వత వికలాంగులైన బీమా పొందిన వ్యక్తులకు, వారి జీవిత భాగస్వాములకు టోకెన్ ప్రీమియం రూ 120 చెల్లింపు పై కూడా వైద్య సంరక్షణ అందజేస్తారు. విధినిర్వహణలో ఉండగా గాయాలు, అనారోగ్యం, అంగవైకల్యం, మరణం వంటి ఆకస్మిక ప్రమాద పరిస్థితుల్లో ఈ ఎస్ ఐ సభ్యత్వం ఉన్న వారికి సహాయం అందుతుంది. వృత్తిలో తీవ్ర గాయాలు అయి పనిచేయలేని పరిస్థితుల్లో ఉన్న వారికి నిరుద్యోగ భృతి కూడా ఈ ఎస్ ఐ అందిస్తుంది. మహిళా ఉద్యోగి కార్మికురాలు గర్భిణీ అయితే 26 నెలల సెలవులో పూర్తి వేతనం పొందవచ్చు. ఇవి కాకుండా, వైకల్యం (తాత్కాలిక వైకల్యం, శాశ్వత వైకల్యం) సహా ఆధారపడిన వారి విషయం లో కూడా ఈ పథకం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు, అంత్య క్రియల ఖర్చులు, ప్రసూతి ఖర్చుల కోసం కూడా నిభందనలు ఉన్నాయి..

## ఎవరెస్ట్ అధిరోహణకు బయలుదేరిన ఎస్ఆర్ఎం విద్యార్థులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థులు బయలుదేరారు. గురువారం ఉదయం యూనివర్సిటీ ఆవరణలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొంటున్న విద్యార్థులు, ప్రొఫెసర్లకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంతో సాహసంతో కూడిన ఈ యాత్రలో విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకోవాలనీ యూనివర్సిటీ పేరునుమరింత ఇనుమడింప చేయాలని కోరారు. ఈ యాత్రను రూపకల్పన చేసిన డాక్టర్ సిద్ధార్ద్ శంకర్ త్రిపాఠిని అభినందించారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొంటున్న ఇంజినీరింగ్ విద్యార్థులు శ్రీహర్షిత, భవ్యశ్రీ, రమ్యశ్రీ, చందన, సోహన్ కుమార్, సంజన, వేదాంశ్, ఆదిత్య, ఆకాష్, డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్ రంజన, డాక్టర్ మనస్వి, డాక్టర్ హిరాకోల నుదుటను తిలకం దిద్ది అక్షింతలతో ఆశీర్వచనాలు అందించారు. ఎవరెస్ట్ యాత్రకు బయలుదేరిన బృందం తిరిగి 28న యూనివర్సిటీ చేరుకుంటుందని డైరెక్టర్ సిద్ధార్థ త్రిపాఠీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ భరద్వాజ్, అసోసియేట్ డైరెక్టర్ ఉదయన్ భక్షి, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, కమ్యూనికేషన్ డైరెక్టర్ పంకజ్లు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి టిడిపి ప్రభుత్వం.. ప్రతి పంటకు సాగునీరు అందిస్తాం..



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వంరైతు పక్షపాతి అని, రైతుల మేలుకోరే ప్రభుత్వం అని స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీరాపురం గ్రామంలో గురువారం మేజర్ కాలువ మారమ్మత్తులు, సాగు నీరు పంటపొలాలకు అందించెందుకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నెత్రుత్వంలో గత నెలలో నియోజకవర్గం లోని అన్ని మేజర్ కాల్వల మరమ్మత్తులతో పాటు అన్ని పంట కాల్వల మరమ్మత్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా గురువారం నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి లతో కలిసి వీరాపురం గ్రామంలో సాగునీటి కాల్వ ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరాపురం గ్రామంలో కాలువ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ , పల్నాడు ప్రాంతంలో ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగం మీదే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు అన్నారు.

**గత పాలకుల పాపల వల్ల రైతులు నష్టపోయారు... యరపతినేని....** ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ , గత వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైందన్నారు. వైసిపి పాలకులు రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారు , పంటల సాగుకు నీరు అందించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. గత పాలకుల పాపాలకు రైతులు నష్టపోయారని , అయితే తన హయాంలో నియోజకవర్గంలో పంట కాలువల మరమ్మత్తులకు అత్యధిక ప్రాధా న్యత నిచ్చనని నియోజకవర్గంలోని అన్ని మేజర్ కాలువలలో పూడికతీతలు, మరమ్మతులు చేయించామన్నారు.

## కనకదుర్గగా దర్శనమిచ్చిన జగన్మాత

**తెనాలి టౌన్ న్యూస్ :** అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపూటమ్మ, బెజవాడ దుర్గమ్మ, నవరాత్రుల్లో భాగంగా గురువారం 8వ రోజు, కనకదుర్గమ్మ గా భక్తులకు దర్శనమిచ్చింది.పట్టణంలోని రామలింగేశ్వరపేటలోని దేవి చౌక్ లో వేయించేసిన శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారు, శివాజీచౌక్ లోని కాళికాదేవి గుడి వద్ద, గురవయ్య కాలనీ లోని అమ్మవారి గుడి వద్ద, రామస్వామీ పేట లోని, శ్రీ కొదండ రామాలయం లోను, శ్రీ కనకదుర్గా దేవీ గా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి అలంకారం నిర్వహించి, ప్రత్యేక అర్చన లతో, విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, భరత నాట్యాలు, భక్తులను విశేషంగా అల్లరించాయి. అనంతరం భక్తులకు, తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

